
సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..
epaper.manachourasta.com
# మన చౌరాస్తా
The Complete News way
సంపుటి : 02 | సంచిక : 117 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం | 30.08.2025



## అఖండ–2 మరింత ఆలస్యం

4లో

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు
# స్పీడప్ కావాలి

• జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



2లో



## జర్నలిస్టులు సమాజహితం కోసం
# పనిచేయాలి

• సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాస్, బోరెడ్డి అయోధ్యరెడ్డి

**హనుమకొండ, మన చౌరాస్తా :** జర్నలిస్టులుగా సమాజహితం కోసం పనిచేయాలని రాష్ట్ర సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాస్, బోరెడ్డి అయోధ్యరెడ్డిలు అన్నారు. అధికారిక పర్యటన నిమిత్తం వరంగల్ కు విచ్చేసిన పీవీ శ్రీనివాస్, బోరెడ్డి అయోధ్యరెడ్డిలను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆత్మీయ సన్మానం జరిగింది. క్లబ్ కు వచ్చిన సీనియర్ జర్నలిస్టులైన సమాచార కమీషనర్లు క్లబ్ సభ్యులతో ముచ్చటించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, గౌకారపు శ్యాం, యంసాని శ్రీనివాస్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఎండీ నయీంపాషా, బలవారి విజయ్ రాజ్, యూనియన్ల నేతలు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, వల్లాల వెంకటరమణ, గడ్డం కేశవమూర్తి, పెండెం వేణుమాధవ్, ఎం అరుణ్, బూరం ప్రశాంత్, నల్లాల బుచ్చిరెడ్డి, విద్యాసాగర్ పలువురు సీనియర్ జర్నలిస్టులు హాజరయ్యారు.

**పారదర్శకమైన పాలన కోసమే స.హ చట్టం**

ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికార యంత్రాంగంలో జవాబుదారీతనమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ శ్రీనివాసరావులు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం 2005పై రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో పి ఐ ఓ, ఆపిలెట్ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర సమాచార కమిషనర్లకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డీసీపీలు షేక్ సలీమా, అంకిత్ కుమార్ లు పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలో వారు మొక్కలు నాటారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర సమాచార హక్కుచట్టం కమిషనర్లు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పౌరులకు పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన అందించడంలో కీలకమైన సాధనమని తెలిపారు.

wanted
విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 | 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..
మన చౌరాస్తా
The Complete News way



# విశ్వ సాహితి కళావేదిక జిల్లా అధ్యక్షుడిగా మసురం

**జనగామ, మన చౌరాస్తా :** విశ్వ సాహితి కళావేదిక జనగామ జిల్లా అధ్యక్షుడిగా కవి, ప్రముఖ చిత్రకారులు మసురం రాజేంద్ర ప్రసాద్ ను నియామించామని కళావేదిక చైర్మన్ కె.రమావతి శుక్రవారం పంపిన నియామకపత్రంలో పేర్కొన్నారు. ఒక ఆశయంతో సాహిత్యాభిలాషతో నిరంతర సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవ కార్యక్రమాలు చేయాలని తలంపుతో విశ్వ సాహితి కళావేదిక ప్రారంబించామని జనగామ జిల్లాకు అధ్యక్షుడిగా రాజేంద్ర ప్రసాద్ ను నియమించామని తెలిపారు. సాహిత్య, సాంస్కృతిక, సమాజసేవ కార్యక్రమాల్లో నిరంతరం కొనసాగాలని ఆకాంక్షిస్తూ రమావతి తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ రమావతికి కృతజ్ఞతలు తెలిపారు. రాజేంద్రప్రసాద్ నియామకం పట్ల జనగామ జిల్లా కవులు,కళాకారులు, కళా సాహితి సంస్థలు హర్షం వ్యక్తం చేశాయి. కవులు కళాకారుల ఐక్య వేదిక అధ్యక్షులు జి. కృష్ణ, అభినందన కల్చరల్ సొసైటీ అధ్యక్షులు అయిలా సోమనరసింహాచారి, కవి హృదయం సాహిత్య వేదిక అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వరా చారి, తెరసం జిల్లా అధ్యక్షులు పొనుగంటి రామమూర్తి, శ్రీశ్రీ కళావేదిక జనగామ జిల్లా అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, పొట్టబత్తిని భాస్కర్, డాక్టర్ వేముల సదానందం, జె ఎస్ కె మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో, చిలుమోజు సాయికిరణ్, తెలంగాణ గౌడ రచయితల సంఘం గడ్డం మనోజ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్,కవులు మాన్యపు భుజేందర్, అంకాల సోమయ్య, మ్యూజిక్ ఆనంద్ తదితరులు అభినందనలు తెలిపారు.



# ఇండ్ల నిర్మాణాలు ఇంకా స్పీడప్ కావాలి

## • జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** నిరుపేదలకు సొంత ఇంటి కల సాకరం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జిల్లా లో వేగవంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. రఘునాథపల్లి మండలం మేకలగట్టు గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ నిర్మాణాలు త్వరితగతన పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఇసుక కూడా ఉచితంగా ప్రభుత్వమే ఇస్తుందని, మేస్త్రీలు కూడా నిర్ణయించిన ధర ప్రకారం ఇల్లు కట్టాలని, ఇల్లు కట్టుకునే లబ్ధిదారులు మేస్త్రీ లకు ఎక్కువ ధర డబ్బులు ఇవ్వకూడదని అన్నారు. ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి దశల వారీగా ప్రభుత్వం నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేస్తుందన్నారు. ఇసుక, మొరం తదితర సామాగ్రి విషయం లో ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మేకల గట్టు నుండి జీబి తండా కి వెళ్లే రోడ్ వద్ద నిర్మించిన బ్రిడ్జి మీద విద్యుత్, వివిధ మరమ్మత్తు లను త్వరతిగతిన పూర్తి చేసి ప్రయాణికులకు వినియోగం లోకి తీసుకరావాలని ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట మండల తహసీల్దార్, ఎంపీడీఓ, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులు ఉన్నారు.





# పొన్నం సత్తయ్య గౌడ్‌కు నివాళి

**హుస్నాబాద్, మన చౌరాస్తా :** మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ 15వ వర్ధంతి సందర్భంగా కరీంనగర్‌లోని సత్తయ్య గౌడ్ ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు సోదరులు పొన్నం అశోక్ గౌడ్, పొన్నం రవిచంద్ర గౌడ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, మంత్రి అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సత్తయ్య గౌడ్ జ్ఞాపకాలను స్మరించారు.



# స్నేహితులందరూ ఏకమై కదిలారు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో తమ తోటి స్నేహితుని కోసం స్నేహితులందరూ ఏకమై ఆదర్శంగా నిలిచిన సంఘటన శుక్రవారం నాడు చోటు చేసుకుంది. తమతో కలిసి ఉన్న స్నేహితుడు అకస్మాత్తుగా మృత్యువు కబళించడం ఆ స్నేహ బృందాన్ని కలిచి వేసింది. తమలో ఎవరికి ఆపద వచ్చినా సంతోషం కలిగిన ఈరల్ల శ్రీనివాస్ నేనున్నానంటూ వయసుతో సంబంధం లేకుండా అందరితో స్నేహంగా ఉన్న విషయాన్ని గుర్తు చేసుకొని ప్రతి ఒక్కరు బాధపడ్డారు. శుక్రవారం నాడు దశదినకర్మకు స్నేహితులే ఖర్చు భరించి ఆదర్శంగా నిలిచారు. అనంతరం ముల్కనూర్ లోని బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా ప్లేట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

# పెన్షన్ విద్రోహ దినం పోస్టర్ ఆవిష్కరణ

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా పరిషత్ ఆవరణలోని పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం భవనంలో పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1న జరగనున్న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సిపిఎస్‌ను రద్దు చేసి, ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ, బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చాగంటి రవి, జిల్లా కోశాధికారి మాడుగుల రాజమౌళి, జిల్లా సహాయక కార్యదర్శి మైదం కిరణ్, నాయకులు యట సారంగపాణి, అశోక్ తదితరులు పాల్గొన్నారు. సమితుల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు, సంఘ భాధ్యులు, ఉద్యోగులు, జిల్లా నాయకులు అందరూ కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.





# ఉపాధ్యాయ వృత్తిలో సంతృప్తి

రఘునాథపల్లి, మన చౌరాస్తా : ప్రయోజకుడైన శిష్యుడు తారసపడి నమస్కారం చేసి పలుకరించినపుడు పొందే అనుభూతి అనిర్వచనీయం కనుక ఉపాధ్యాయ వృత్తి లో లభించే సంతృప్తి వెలకట్టలేమని కుర్రెముల యాదగిరి అన్నారు. 36 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తి లో కొనసాగి రఘునాథపల్లి మండలం మండలగూడెం ప్రభుత్వ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ గా పదవీ విరమణ చేసిన సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన వీడ్కోలు అభినందన సభలో ఆయన మాట్లాడుతూ తనను అభినందించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తాను పని చేసిన కోలుకొండ, నిడిగొండ, పెద్దమదురు, చించనకోట, మండలగూడెం తదితర ప్రతి పాఠశాలలో సహకరించిన సహచర ఉపాధ్యాయులు, గ్రామస్థుల ప్రోత్సాహ సహకారాలను గుర్తు చేస్తూ అభినందించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పూర్వ ఏపిటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఏ నరసింహ రెడ్డి, ప్రస్తుత టి పి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ఎన్.రాజు మండల విద్యాధికారులు ఇతర వక్తలు మాట్లాడుతూ యాదగిరి ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూనే బహుముఖ ప్రజ్ఞా శాలిగా రాణించారని అన్నారు. పరపతి సంఘాల ద్వారా బంధు మిత్రులు స్నేహితులలో పొదుపు గురించి ప్రోత్సహించారు. లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టి అవసరార్థులను ఆదుకోవడంలో ప్రధాన భూమిక పోషించారు. వృత్తి పరమైన సంఘ నాయకునిగా రాణించి, విద్యార్థుల అభిమానం చూరగొన్న యాదగిరి అభినందనీయులని వక్తలు ప్రశంసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజుపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రఘునాథపల్లి మండల విద్యాధికారి రఘునందన్ రెడ్డి, నర్మేట మండల విద్యాధికారి ఎం. ఆయిలయ్య, లింగాలఘనపూర్ మండలవిద్యాధికారి విష్ణు మూర్తి, లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ భారతి రవీందర్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకుడు రామస్వామి తదితర ప్రముఖులు ప్రసంగించారు. ఈ సందర్భంగా యాదగిరి మాధవి దంపతులను పాఠశాల విద్యార్థులు, గ్రామస్థులు, వివిధ సంఘాల నాయకులు, బంధు మిత్రులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

# ఘనంగా కుంకుమార్చన



**బచ్చనపేట, మన చౌరాస్తా :** మండల కేంద్రంలోని రెడ్డి స్ట్రీట్ లో నిలుపుకున్న గణేష్ మండపం వద్ద కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు పాతూరి మంజుల, పడిగల జయమ్మ,పాతూరి లలిత, పడిగల మేఘమాల,పాతూరి మాధురి రెడ్డి, కవిత, స్వప్న రెడ్డి, శ్వేత రెడ్డి, రమ్య రెడ్డి, కీర్తి ప్రియ రెడ్డి, యువీక్ష రెడ్డి, అన్నపూర్ణ తదితరులు పాల్గొని ఆ గణనాథునికి ప్రత్యేక పూజలు చేసి రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని గణనాథుని కోరుకున్నట్లు తెలిపారు.



# ఉప రాష్ట్రపతి అభ్యర్థి కోసం ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ప్రచారం

**ఢిల్లీ, మన చౌరాస్తా :** వచ్చేనెల 9న జరగబోయే ఉప రాష్ట్రపతి ఎన్నికల ప్రచారంలో భాగంగా మహారాష్ట్రలో పలు కీలక నాయకులను ఇండి అలయన్స్ ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. శివసేన అధ్యక్షుడు ఉద్ధవ్ థాక్రే, ఎన్సీపీ అధినేత శరత్ పవార్‌లతో భేటీ అయ్యారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరంపై ఆయా నాయకులతో చర్చించారు. ఈ భేటీకి మహారాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు హర్షవర్ధన్, ముంబై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వర్షగైక్వాడ్, రాజ్యసభ కాంగ్రెస్ పార్టీ విప్ నజీర్ హుస్సేన్, మహారాష్ట్రలో కాంగ్రెస్, శివసేన, ఎన్సీపీ ఇతర మిత్రపక్షాలు పాల్గొన్నాయి.





# ముసాయిదా ఓటర్ల జాబితా రెడీ

- అభ్యంతరాలు ఉంటే చెప్పండి
- జనగామ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ, మన చౌరాస్తా :** కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో ముసాయిదా ఓటర్ల జాబితా సిద్ధం చేయడం జరిగిందని దానిపై అఖిలపక్ష పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితా సిద్ధం చేయడం జరిగిందని, జిల్లాలోని వార్డులలో గ్రామపంచాయతీలలో ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 29,30 తేదీలలో అందచేయాలన్నారు. జిల్లాలో 12 మండలాలలోని 280 గ్రామపంచాయతీలలో 2534 వార్డులకు గాను 2534 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మహిళా ఓటర్లు 2,02,906 ఉండగా పురుషులు 1,98,466 ఇతరులు 8 మొత్తంగా 4,01,380 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. సెప్టెంబర్ రెండో తేదీన ఫైనల్ లిస్ట్ రూపొందించడం జరుగుతుందన్నారు. ఓటరు మార్పులు, చేర్పులు కూడా దరఖాస్తులు అందించవచ్చునన్నారు. బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయని, సిబ్బంది కూడా సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. అఖిల పక్ష పార్టీ ప్రతినిధుల సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి బృంగి భాస్కర్, పి ప్రశాంత్ ,భారత రాష్ట్ర సమితి రావెల రవి, బి నవీన్ నాయక్, బిజెపి ఏ. విజయభాస్కర్ ,సిపిఎం బి. వెంకట మల్లయ్య, సిపిఐ సొప్పరి సోమయ్య, టిడిపి టీ.అజయ్ కుమార్, ఆర్టీపీ మెంబర్ అభి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సెయింట్ మేరీస్‌లో తెలుగు భాషా దినోత్సవం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాదు రోడ్ నందు గల సెయింట్ మేరీస్ తెలుగు ఉపాధ్యాయుల, వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జైమోన్ థామస్ మాట్లాడుతూ మనం ఏ భాషలోనైనా పట్టు సాధించాలంటే తెలుగులో పట్టు ఉంటేనే అది సాధ్యమవుతుందని, తెలుగు వారమైన మనం తెలుగులో మాట్లాడడానికి మొహమాట పడవద్దని, మన తెలుగు ఘన కీర్తిని దశ దిశల పరివ్యాప్తం చేయాలని దేశభాషలందు తెలుగులెస్స అన్న శ్రీకృష్ణ దేవరాయలు మాటలను అక్షరాల నిజం నిజం చేయవలసిన బాధ్యత నేటి విద్యార్థుల పైన ఉందని తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు భాష ఉపాధ్యాయులు కవి రంగరాజు ప్రసాద్ మాట్లాడుతూ ఆంగ్లేయులు సహితం మన తెలుగు భాషను ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ గా కొనియాడారని బ్రిటిషర్ అయిన సర్ సిపి బ్రౌన్ కూడా మన వేమన రాసిన శతక పద్యాలను అనువదించుకొని చదివాడని మాతృభాష దూరమయ్యే ప్రతి ఒక్కరు మాతృ ప్రేమకు దూరమైనట్టేనని తెలిపారు. తెలుగు భాష దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణాలను వాటి నేపథ్యాలను వివరించారు. అనంతరం చిన్నారులు పాడిన పద్యాలు నృత్యాలు ఆద్యంతం అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జైమోన్ థామస్, భాషా ఉపాధ్యాయులు రంగరాజు ప్రసాద్, జైపాల్ రెడ్డి, రాజిరెడ్డి, గుణవర్ధన్,ప్రమీల, నర్మద రాజు, నరసింహా, సరిత, లలిత, మమత, విన్యా , కవిత, హేమలత, శాలిం, శైలజ పాల్గొన్నారు.

# రోడ్లపై సంచరిస్తున్న పశువులు బంజరు దొడ్డికి..

**ఆదిలాబాద్, మన చౌరాస్తా :** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ప్రధానం రోడ్డుపై సంచరిస్తున్న 10 పశువులను గ్రామ పంచాయతీ ఈవో సురేష్ తమ సిబ్బందితో పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన బంజరు దొడ్డికి తరలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాల మేరకు రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా రోడ్డుపై సంచరిస్తున్న పశువులను బంజరు దొడ్డిలోకి తరలించామని తెలపారు. పశువుల యజమానులు ప్రతి ఒక్కరు తమ పశువులను ఇళ్లలోనే కట్టి ఉంచాలని, ఒకవేళ మొదటిసారి పశువులు రోడ్డుపై కనబడితే తీసుకువచ్చి బంజరు దొడ్డిలో వేయడం జరుగుతుందన్నారు. యజమాని పశువును తీసుకు వెళ్లడానికి 2000 జరిమానా కట్టవలసి ఉంటుందన్నారు. రెండవ సారి పశువును రోడ్డుపై కనబడితే తీసుకువచ్చి బంజరు దొడ్డిలో వేయడం జరుగుతుంది. ఆ పశువును విడిపించడానికి 5 వేల రూపాయలు జరిమానా కట్టవలసి ఉంటుందన్నారు. మూడోసారి పశువు రోడ్డుపై కనబడితే ఆ పశువును ఉన్నతాధికారుల సూచనల ప్రకారం వేలం వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రెండో ఎస్సై రవీందర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి సాయం



**బచ్చనపేట, మన చౌరాస్తా :** మండలంలోని బండనాగారం నిరుపేద కుటుంబానికి చెందిన మానేపల్లి భూధవ్వ కొద్దిరోజుల క్రితం మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసి అండగా నిలిచారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఆరెళ్ల భాస్కర్, జంగిలి స్వామి, ఆముదాల సుధాకర్ రెడ్డి, చంద్రరెడ్డి, ఇజ్జగిరి కరుణాకర్, నరేష్, లక్ష్మారెడ్డి, దేవయ్య, యాదయ్య, మల్లయ్య, లక్ష్మయ్య, భూమయ్య, బాలరాం, రాములు, నరసింహులు, ప్రభాకర్, కొంచెం మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా, తెలుగు బాషా దినోత్సవం




చేర్యాల, మన చౌరాస్తా : చేర్యాల మండల కేంద్రంలో ప్రజెంటేషన్ తెలుగు భాష దినోత్సవం పాఠశాలలో జాతీయ క్రీడా, తెలుగు బాషా దినోత్సవాలు స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ జ్యోతి అధ్యర్యంలో ఘనంగా నిర్యహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆగష్టు 29న మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రీడల్లో రాణిస్తూ మన పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని గిడుగు రామ్మూర్తి, గురజాడ అప్పారావు తెలుగు భాష గొప్పతనం ప్రపంచ ప్రఖ్యాతి గాంచేలా వారు చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో పి ఈ టి లు రమేష్, నాగరాజు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

**ఆదిలాబాద్, మన చౌరాస్తా :** ఇచ్చోడ మండలంలోనీ దుబార్ పేట్ గ్రామానికి చెందిన కళాకారులు ఉత్తమ ఉపాధ్యాయుడు నైతం జైతు ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాకారులు కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులు నైతం జైతు తన 20 ఏళ్ల సర్వీసులో కొన్ని వందల మంది విద్యార్థులను తీర్చిదిద్దుతూ వారికి ఉన్నత విద్యను అందిస్తూ ఆదివాసి సమాజం పట్ల వారి ఆచారాలపై పరిశోధన చేస్తూ తన జాతిలోని సంస్కృతి సాంప్రదాయాల పట్ల సంపూర్ణ అనుభవంతో అందరినీ చైతన్య పరచడం అభినందనీయం అన్నారు. ఇంద్రవెల్లి మండలంలోని మర్కాగూడ గ్రామంలోనీ ప్రైమరీ స్కూల్లో హెచ్ఎం గా ప్రమోషన్ పొందినందుకుగాను శాలువాతో ఘనంగా సత్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు కాత్లే శ్రీధర్, చాకటి రమేష్, సోయం విక్రమ్, భగవాత్ పాల్గొన్నారు.




# నాగ్ బర్త్‌డే స్పెషల్ మ్యాష్ అప్ విడుదల

టాలీవుడ్‌లో ఎంతోమంది హీరోలున్నప్పటికీ గ్రీకువీరుడు, మన్మధుడు, కింగ్ అనగానే గుర్తొచ్చేది మాత్రం నాగార్జుననే. నటనలో శివ నుంచి మొదలు ఇక తనకు తిరుగులేదని నిరూపించుకున్నాడు.66 ఏళ్ల వయసులోనూ భిన్నమైన పాత్రలు ఎంచుకుంటూ వరుస సినిమాలతో అలరిస్తున్నాడీ హీరో. శుక్రవారం అక్కినేని హీరో పుట్టినరోజు సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ ఓ స్పెషల్ మ్యాష్‌అప్ వీడియోను విడుదల చేసింది. ఇప్పటి వరకూ ఆయన చేసిన సినిమాల్లోని కొన్ని పాత్రల ఫేమస్ డైలాగులతో చేసిన ఈ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. 'ఈ ఫీల్డ్‌లో కొత్తగా ట్రై చేయాలంటే నేనే' అంటూ నాగార్జున డైలాగ్ ఆకట్టుకుంటోంది. నాగ్ బర్త్ డే సందర్భంగా అయనకు సినీ రాజకీయ ప్రముఖులు,అభిమానులు విషెస్ తెలిపారు.






# అఖండ-2 మరింత ఆలస్యం

విజయవంతమైన 'అఖండ' చిత్రానికి కొనసాగింపుగా రూపొందుతున్న 'అఖండ 2: తాండవం' విడుదల వాయిదా పడిరది. నిర్మాణానంతర పనుల కోసం అదనపు సమయం కేటాయించాల్సి రావడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా నిర్మాణ సంస్థలు ఓ ప్రకటనలో తెలిపాయి. బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. సంయుక్తా మేనన్ కథానాయిక. ఎం.తేజస్విని నందమూరి సమర్పణలో 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్నారు. సెప్టెంబరు 25న సినిమాని విడుదల చేయాలని ఇదివరకు నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే, సినిమా స్థాయిని దృష్టిలో ఉంచుకుని మరింత నాణ్యమైన రీరికార్డింగ్, విజువల్ ఎఫెక్ట్స్ హంగుల్ని జోడిరచడం కోసం సినిమా విడుదలని వాయిదా వేస్తున్నట్టు- నిర్మాణ వర్గాలు తెలిపాయి. కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నాయి. ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ అనుభూతిని పంచడం కోసం విజువల్స్ పరంగా, స్కేల్ పరంగా రాజీపడకుండా మా బృందం పనిచేస్తోంది. 'అఖండ'కి కొనసాగింపుగా వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. అందుకు దీటు-గా చిత్రాన్ని మలచడంపై దృష్టి పెట్టామని నిర్మాణ వర్గాలు తెలిపాయి. యువ కథానాయకుడు ఆది పినిశెట్టి ఇందులో కీలక పాత్రని పోషిస్తున్నారు. సంగీతం తమన్ అందిస్తున్నారు.



## శివాజీ మూవీలో అందుకే
# నటించలేదు
## నటుడు సత్యరాజ్

తలైవర్ సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న చిత్రం శివాజీ. కమర్శియల్ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ చిత్రానికి శంకర్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమాలో విలన్‌గా సుమన్ నటించాడు. అయితే ఈ సినిమాలో విలన్ పాత్రకి మొదటగా సత్యరాజ్‌ని అనుకున్న విషయం తెలిసిందే. కానీ అనుకొని కారణాల వలన ఈ ప్రాజెక్ట్ నుంచి సత్యరాజ్ తప్పకున్నాడు. దీంతో మీడియాలో రజనీకి, సత్యరాజ్‌కి గొడవ అయ్యిందని అందుకే ఈ సినిమా చేయడానికి సత్య రాజ్ ఒప్పకోలేదని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే దాదాపు 18 ఏండ్ల తర్వాత ఈ వివాదంపై తాజాగా స్పందించాడు నటుడు సత్యరాజ్. తాను శివాజీ సినిమా ఎందుకు చేయలేదు అనే కారణాన్ని వెల్లడిరచాడు. శివాజీ సినిమా నేను ఒప్పకోకపోవడానికి బలమైన కారణముంది. నా కెరీర్ అప్పడప్పడే మొదలైంది. అప్పడే హీరోగా నటించడం గుర్తింపు రావడం జరుగుతుంది. ఆ సమయంలో శంకర్ నా దగ్గరికి వచ్చి విలన్ రోల్ ఆఫర్ చేశాడు. నేను అప్పడు విలన్‌గా అంగీకరించి ఉంటే తర్వాత నాకు అన్ని విలన్ పాత్రలే దొరికేవి. అందుకే శంకర్ ఇచ్చిన ఆఫర్‌ని రిజెక్ట్ చేశాను. అయితే నేను రిజెక్ట్ చేసిన అనంతరం మీడియాలో చాలా రూమర్లు వచ్చాయి. కానీ అవేవి నిజం కాదు. అంటూ సత్యరాజ్ చెప్పకొచ్చాడు. దాదాపు 38 ఏళ్ల తర్వాత రజనీ, సత్యరాజ్ కలిసి'కూలీ' సినిమాలో నటించారు. ఈ సినిమాకు లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహించగా.. ఇటీవలే విడుదలై మంచి విజయాన్ని అందుకుంది.